## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.28-08-2024 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 20-08-2024. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/123- ది.10-07-2024 బుధవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/124- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/125- శ్రీమతి జె. సూర్య కుమారి, గార్డెనరు వికలాంగుల కోట కింద కలెక్టర్, కృష్ణా మచిలీపట్నం వారి ఉత్తర్వుల No.A/164/2020, Dt.31-03-2022 ద్వారా నియమింపబడి విజయవాడ నగరపాలక సంస్థ నందలి హార్టికల్చర్ సెక్షన్ నందు గార్డెనరు గా పనిచేస్తున్నారు. వారు తమ అర్జీ తేది.09.02.2024 నందు తాను (90%) మూగ, చెవిటి అంగ వైకల్యం కలిగివున్నానని, తను తన స్వస్థలమైన మచిలీపట్నం, కృష్ణా జిల్లా నందు నివసిస్తున్నాననియు, ఉద్యోగ రీత్యా రోజు మచిలీపట్నం నుండి విజయవాడకు ప్రయాణించవలసి ఉన్నందున తన కుటుంబ సహాయం తీసుకొనవలసి వస్తున్నదని, దానివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నదని తెలుపుతూ తనను విజయవాడ నగరపాలక సంస్థ నుండి మచిలీపట్నం నగరపాలక సంస్థకు బదిలీ చేయవలసినదిగా కోరినారు.

విజయవాడ నగర పాలక సంస్థ నందు గల ఆఫీసు రికార్డుల ప్రకారము శ్రీమతి జె. సూర్య కుమారి గారు కలెక్టర్, కృష్ణా మచిలీపట్నం వారు జారీచేసిన ఉత్తర్వులు No.A/164/2020, Dt.31-03-2022 ప్రకారము వికలాంగుల కోటా నందు గార్డెనరుగా నియమించబడినారు. సదరు కలెక్టర్, కృష్ణా మచిలీపట్నం వారి ఉత్తర్వులు ననుసరించి విజయవాడ నగర పాలక సంస్థ కమీషనరు గారు ఆమెను గార్డెనరుగా ది.01.04.2022 నుండి పనిచేయవలసినదిగా Rc.C24-5702/96, Dt.07.05.2022 న ఉత్తర్వులను జారీ చేసినారు.

పై బదిలీ విషయమై మచిలీపట్నం నగర పాలక సంస్థ వారు తమ ఇంజనీరింగ్ విభాగము నందు వున్న 7 గార్డెనరు పోస్టులలో 5 గార్డెనరు పోస్టులు ఖాళీగా ఉన్నవని తెలియజేస్తూ రోస్టర్ పాయింట్ 06 వికలాంగుల వారికి కేటాయించబడినందున శ్రీమతి జె. సూర్య కుమారి, గార్డెనరు విజయవాడ నగర పాలక సంస్థ నుండి మచిలీపట్నం నగర పాలక సంస్థ కు బదిలీ అగుటకు అభ్యంతరం లేదని తెలుపుతూ తమ కౌన్సిల్ ఆమోదము (NOC) తెలియజేసినారు. మరియు సూర్య కుమారి, గార్డెనరు బదిలీ విషయమై డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు తమ లేఖ Roc No.14024/133/2024/03,

**Dt.29.06.2024 నందు విజయవాడ, మునిసిపల్ కౌన్సిల్ వారి ఆమోదముతో రిమార్కులు పంపవలసినదిగా కోరియున్నారు.**

**కావున శ్రీమతి జె. సూర్య కుమారి, గార్డెనరు గారిని విజయవాడ నగర పాలక సంస్థ నుండి మచిలీపట్నం నగర పాలక సంస్థ కు బదిలీ చేయుటకు గానూ, No Objection Certificate జారీ నిమిత్తం మరియు ప్రభుత్వమునకు ప్రతిపాదనలు పంపుటకు గాను మునిసిపల్ కౌన్సిల్ అనుమతి కొరకు సమర్పించబడిన ఆఫీసు సూచన చదవడమైనది.**

**(**Rc.C**22-102266/2024 --** E.No.**60148)**

**4/126-** **విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని 62వ డివిజన్ పాయకాపురం నందు గల 268 & 269 సచివాలయం బిల్డింగ్ – 10.50 మీ** X **7.75 మీ = 81.52 చ||మీ అనగా సుమారు 893 చ|| అ|| విస్తీర్ణము గల భవనము పూర్తిగా శిధిలమై, అందులో పని చేయుచున్న సచివాలయ ఉద్యోగులకు మరియు అక్కడికి వచ్చిన ప్రజలకు ప్రమాధకరముగా ఉన్నది కావున సదరు భవనమును తొలగించవలసి ఉన్నది.**

**పైన తెలుపబడిన భవనము నిర్మించి 35 సంవత్సరములు పైబడి పూర్తిగా శిధిలమై మరమ్మత్తులకు పనికి వచ్చు అవకాశము లేదు కావున సదరు భవనమును తొలగించవలసిన ఆవశ్యకత వున్నది.**

**కావున, ఓపెన్ ఆక్షన్ పద్ధతి ద్వారా సదరు భవనమును పడగొట్టి శిధిలములను తరలించుకొనిపోవుటకుగాను మరియు రికార్డుల నుండి తొలగించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరడమైనది.**

**(**Rc.E**11-112204/2024)**

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:</u>**

**5/127-** **విజయవాడ నగరంలో ఇల్లు లేని నిరుపేద లబ్దిదారులకి రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం రెండు సెంట్లు నివాస స్థలం కేటాయించి ఇల్లు కూడా నిర్మించి అప్పగిస్తామని ఎన్నికల ప్రణాళిక నందు పేర్కొన్న హామీని అమలు జరుపుచూ విజయవాడ నగరానికి 5 కి.మీ. మధ్య ప్రాంతంలో నివాస గృహాలు నిర్మించి ఇచ్చుటకు తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.**

**<u>శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

**6/128-** **కార్పొరేషన్ కు రావలసిన బకాయిలను చెల్లించకుండా కోర్టులకు వెళ్ళిన అడ్వర్టైజ్మెంట్ సంస్థల నుండి రావలసిన బకాయిలను వసూలు చేయాలని ప్రతిపాదించుచున్నాను.**

**7/129-** VMC **స్టేడియంలు ప్రైవేటు వ్యక్తులు కాకుండా కార్పొరేషన్ వారే నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.**

**8/130-** **నగరంలో సచివాలయాలలో పని చేసే వార్డు సెక్రటరీలు చాలా కాలంగా ఒకే చోట పని చేస్తున్నారు. కావున వారందరినీ నగరం లోని ఇతర సచివాలయాలకు మార్చవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.**

9/131- పటమట ప్రాంతం మరియు బెంజి సర్కిల్, బందర్ రోడ్డు, రామవరప్పాడు ప్రాంతములకు ప్రత్యేకంగా శానిటేషన్ సిబ్బందిని కేటాయించి పారిశుద్ధ్య పనులు చేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:

10/132- డివిజన్ పరిధిలో గతంలో శంఖుస్థాపన చేసిన అనేక రోడ్లు నిర్మాణాలు Election code రావడం వలన ఆగిపోయాయి. కనుక వాటి నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:

11/133- విజయవాడ నగరపాలక సంస్థ లో నూతనంగా నిర్మిస్తున్న భవనంలో కాంట్రాక్టర్ పనులు చాలా నాసిరకంగా చేస్తున్నారు. కార్పోరేషన్ కి పనుల పై వచ్చే ప్రజలు కూడా ఈ పనులు చూసి ఇంటీరియల్ వర్క్స్ చూసి చాలా చులకనగా మాట్లాడుతున్నారు. కావున జరుగుతున్న పనులను పరిశీలించి కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:

12/134- 8వ డివిజన్ లో శ్యామ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో 19వ డివిజన్ సచివాలయం ఉన్నది. స్థానికుల కోరిక మేరకు సచివాలయమును మార్చి స్థానికులకు ఉపయోగపడే విధముగా అందుబాటులోకి తీసుకురావలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

13/135- వీధి జంతువుల నుండి ప్రజలను రక్షించు విధముగా చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:

14/136- ప్రత్యేక కమిటీ సమావేశములకు గానీ, స్టాండింగ్ కమిటీ సమావేశములకు గానీ, కౌన్సిల్ సమావేశములకు గానీ సభ్యులు అత్యవసరంగా భావించి పెట్టిన ప్రతిపాదనలను ఇంజనీరింగ్ సెక్షన్ లోని అధికారులు ముఖ్యంగా సర్కిల్-3 అధికారులు త్వరితగతిన అంచనాలు వేసి సమావేశములు జరిగే లోపు అందజేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:

15/137- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా మంచినీరు సప్లై నిమిత్తము నిర్మించబడిన వాటర్ రిజర్వాయర్లు ప్రతి నెలలో 15 రోజులకి ఒకసారి చొప్పున నెలకు 2 సార్లు రిజర్వాయర్లు క్లీనింగ్ చేయుటకు ప్రత్యేక సిబ్బందిని నియమించి పూర్తి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:

16/138- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణమునకు కేంద్ర ప్రభుత్వం Budget లో 2024-2025 సం.నకు రూ.15,000 Crs (కోట్లు) కేటాయించడం హర్షనీయం. ఈ కేటాయింపు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోడి గారికి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి, ఈ నిధులు సాధించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్

కళ్యాణ్ గారికి విజయవాడ నగరపాలక సంస్థ తరపున అభినందనలు తెలియచేయుటకు ప్రతిపాదించుచున్నాను.

17/139- అమరావతి రాజధానికి రైల్వే కనెక్టివిటీ (connectivity) కొరకు కేటాయింపులు చేసినట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి గారిని పార్లమెంటు సాక్షిగా విజయవాడ పార్లమెంటు సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) గారు అడిగిన ప్రశ్నకు మంత్రి గారు ఇచ్చిన సమాధానము సంతోషదాయకము. ఈ సందర్భముగా కేటాయింపులు చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి గారికి, ప్రశ్నించిన పార్లమెంటు సభ్యులకు ధన్యవాదములు తెలుపుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>

18/140- 3వ డివిజన్ కి చెందిన 23వ సచివాలయం 5వ డివిజన్ కి చెందిన కొండ ప్రాంతం లోని కొండ మీద ఉన్నది. కావున క్లస్టర్ లలో ఉన్నటువంటి ప్రజలు సచివాలయం కి వెళ్ళుటకు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున లూర్దునగర్ లోని ఖాళీగా ఉన్నటువంటి దాని లోకి 23వ సచివాలయం మార్చవలసినదిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

<u>శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>

19/141- పటమట బందరు రోడ్డు, మాహానాడు రోడ్డు, గుంటుతిప్ప డ్రయిన్ ల వెడల్పునకు స్థలాలు ఇచ్చి నష్టపోయిన యజమానులకు TDR బాండ్లు వెంటనే ఇచ్చి వారికి న్యాయం చేయవలసినదిగా కోరుచున్నాను.

<u>శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>

20/142- 50% శానిటరీ కంట్రిబ్యూషన్ పథకము క్రింద గతంలో చేసినటువంటి దానికి ఇంకా కాలనీ వాసులకు VMC నుంచి అమౌంట్ చెల్లించవలసి ఉన్నది. ఆ కాలనీ వాసులకు చెల్లించవలసిన అమౌంట్ ను వెంటనే చెల్లించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>

21/143- విజయవాడ నగరపాలక సంస్థలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిబ్బందికి గతంలో అనగా 2014 నుండి 2019 వరకు TDP ప్రభుత్వ హయాంలో రెండు జతల యూనిఫారం, రెండు టవల్స్, సంవత్సరానికి సరిపడా సబ్బులు, సంవత్సరానికి సరిపడా కొబ్బరినూనె విజయవాడ నగరపాలక సంస్థ నుండి అందించడం జరిగేది. గత ప్రభుత్వం 2019 నుండి 2024 వరకు ఇవ్వలేదు కాబట్టి వారి సౌకర్యాలకు ఇబ్బంది కలుగకుండా మరల ఇవన్నీ కూడా (UGD) సిబ్బందికి కూడా ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

22/144- విజయవాడ నగరంలో కొన్ని వీధులు చిన్న వీధులు కావటం వలన UGD వాహనాలు ఆ చిన్న వీధుల లోకి వెళ్ళటం ఇబ్బందికరంగా ఉంది. 64 డివిజన్ లకు '4' మాత్రమే "మినీ జట్టింగ్" వాహనాలు ఉన్నాయి. దీనివలన సిబ్బందికి ఇబ్బందిగా ఉంది. కాబట్టి డివిజన్ కి "ఒక్కటి" చొప్పున "మినీ జట్టింగ్" వాహనాలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

<u>శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>

23/145- 1వ డివిజన్ పరిధిలో మధురానగర్ రైల్వే గేటు ముందు వీధి వెంకటేశ్వర నగర్ లో వున్న ఖాళీ ప్రదేశంలో 1వ డివిజన్ కు సంబంధించిన శానిటరీ ఆఫీస్ మరియు రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>

24/146- పటమట అన్ని ప్రాంతాలలో UGD చాలా తీవ్రంగా ఉన్నది. ముఖ్యంగా Trunk Lines, Collection Wells పూడిక వల్ల UGD పొంగుతున్నది. కావున Collection Wells, Trunk Line లలో పూడిక తీయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ వల్లూరి ఎస్.డి.ఎస్.సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>

25/147- డివిజన్ లో చాలా వృక్షాలు వర్షాల కారణంగా పడిపోవుట వలన ప్రజలకు అనుకోకుండా ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని చెట్లు పెద్దగా ఎదిగి కరెంటు తీగలకు మరియు రోడ్లకు ఏటవాలుగా ఉన్నాయి. కావున హార్టికల్చర్ విభాగము వారికి తెలియచేయునది ఏమనగా పెద్దగా పెరిగి ఇబ్బందిగా ఉన్న చెట్లను తొలగించి చిన్న చెట్లను నాటవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

26/148- 33వ డివిజన్ లో శానిటరీ వర్కర్లు సరిపడనంత లేరు. ఉన్నవారిలో ప్రతిరోజు 10 నుంచి 15 మంది సెలవు పెడుతున్నారు. దీనివలన డివిజన్ లో సమస్య పూర్తిగా పరిష్కారం అవ్వడం లేదు. కావున కనీసం 10 మంది శానిటరీ వర్కర్స్ ను కేటాయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

27/149- 33వ డివిజన్ లో మరియు నగరంలో ఆవులు ఎక్కువగా ఉన్నవి. వాటి కాళ్ళకు గిట్టలు పెరిగిపోవడం వలన అవి నడవలేకపోతున్నవి. మరియు వాటికి ఆహారం లేక రోడ్ల మీద ఉన్న ప్లాస్టిక్ కవర్స్ ను తింటున్నాయి. వీటికి నివాస యోగ్యముగా ఉన్న ప్రదేశము మరియు వాటికి ఏమైనా ప్రమాదం వాటిల్లితే వెంటనే చికిత్స అందించే విధంగా ప్రణాళిక రూపొందించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

28/150- 33వ డివిజన్ లో వీధి కుక్కలు మరీ ఎక్కువగా పెరిగి పోయాయి. దానివలన చాలామంది కుక్కకాటుకు బలి అవుతున్నారు. కావున కుక్కల గురించి వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:</u>

29/151- విజయవాడ నగర వ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించే "క్లాప్ వెహికల్స్" గతంలో తడి చెత్త – పొడి చెత్త వేరు వేరుగా విభజించి ప్రజలను ఉంచమని మైక్ లో అనౌన్స్మెంటు చేస్తూ దేశ భక్తి గీతాలతో మరియు టాక్స్ లు చెల్లించమని "అనౌన్స్మెంటు" చేస్తూ వెహికల్స్ వీధి వీధిలో తిరుగుతూ చెత్త సేకరించేవారు. ప్రజలకు వెహికల్స్ రావటం తెలిసేది, చెత్త భయట పెట్టేవారు. ఇప్పుడు విజిల్స్ తో రావటంతో ప్రజలకు వినిపించక ఇబ్బంది పడుతున్నారు. కావున నగర ప్రజల అభ్యర్థన మేరకు మరల తిరిగి "క్లాప్" వెహికల్స్ లో దేశ భక్తి గీతాలు, ప్రభుత్వ "టాక్స్" చెల్లింపులతో వెహికల్స్ వచ్చే విధంగా మార్పు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

<u>శ్రీమతి అంబటిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>

30/152- మాచవరం యారం వారి వీధిలో గల డా. అంబేద్కర్ భవన్ లోని కల్యాణమండపం నకు "జ్యోతీ రావ్ పూలే కల్యాణమండపం" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>

31/153- భవానీపురం 41వ డివిజన్ పరిధిలో 26 మందికి గాను కేవలం 17 మంది మాత్రమే హాజరు అవుతున్నారు. చెత్త సేకరణ ఆటోకి 6 గురు పోను కేవలం 10, 12 మంది మాత్రమే డివిజన్ లో పని చేస్తున్నారు. కావున శానిటేషన్ పని జరగడం లేదు. మా డివిజన్ లో ఎక్కువ భాగం స్లమ్ ఏరియా కావడం వలన దర్గా ప్రాంతంలో కాలువలు శుభ్రంగా లేవు. ఈ మధ్య "డెంగ్యూ" జ్వరములు వచ్చినవి. కావున శానిటరీ వర్కర్లను కేటాయించాలని ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:</u>

32/154- విజయవాడ నగర పరిసర ప్రాంతములలో కుక్కల వలన బాధితులు రోజు రోజుకు పెరుగుతున్నారు.

నివారణ చర్యలలో భాగంగా వెహికల్ డిపోలో ఒక్క వెహికల్ ఉండుట వలన ఆలస్యం అవుతుంది.

మూడు సర్కిల్స్ కు మూడు వెహికల్స్ ఉన్నచో నివారణలో భాగంగా తొందరగా చర్యలు తీసుకొనుటకు అవకాశం కలదు.

కావున, వెంటనే వెహికల్స్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>

33/155- విజయవాడ నగరంలో పారిశుద్ధ్య కార్యక్రమములు మెరుగుపరచుటకు "నగర పారిశుద్ధ్య వారోత్సవములు" నిర్వహించవలసినదిగా అందులో ప్రజా సంఘాలను ఇతర సంస్థలకు భాగస్వామ్యం చేయవలసినదిగా మరియు ఆ కార్యక్రమమునకు తాత్కాలిక సిబ్బందిని, వాహనములను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

34/156- అమృత్ పథకం 24 x 7 లో భాగముగా 4వ డివిజన్ యందు NH-16 సర్వీసు రోడ్డులు యలమంచిలి కాంప్లెక్స్ వద్ద నుండి NTR కాలనీ పెట్రోల్ బంక్ వరకు మరియు మహానాడు రోడ్డు జంక్షన్ నుండి గురునానక్ నగర్ రోడ్డు జంక్షన్ వరకు వాటర్ పైప్ లైన్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

35/157- 4వ డివిజన్ గురునానక్ రోడ్డు జంక్షన్ నుండి మహానాడు రోడ్డు జంక్షన్ నేషనల్ హై వే సర్వీసు రోడ్డు యందు UGD సదుపాయం లేదు. ఆ రోడ్డు యందు అనేకమయినటువంటి కమర్షియల్ కాంప్లెక్స్ లు కలవు. వారందరూ UGD సౌకర్యం కల్పించవలసినదిగా కోరుచున్నారు. కావున సదరు నేషనల్ హై వే – 16 కి ఇరుపైపులా UGD సౌకర్యం కల్పించుటకు చర్యలు గైకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి అవుతు శ్రీశైలజ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:</u>

36/158- మన కార్పోరేషన్ వారు G.O.Ms.No.32 Revenue Registration Dept., dt.30-01-2023 ద్వారా ఇళ్ళ స్థలాలు రిజిస్ట్రేషన్ చేసి పట్టా ఇచ్చి యున్నారు. కానీ దానికి సంబంధించిన Link Documents ఇవ్వని కారణంగా బ్యాంకు వారు ఋణములు ఇచ్చుటకు అభ్యంతరము తెలుపుచున్నారు. ఇట్టి స్థితిలో గతంలో ఫ్లాట్స్ కు అప్పు ఇవ్వవచ్చు అని నగరపాలక సంస్థ ద్వారా NOC పత్రమును జారీ చేసియున్నాము. అదేవిధముగా ఇప్పుడు కూడా NOC ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

37/159- 58వ డివిజన్ లోని MBP స్టేడియం కాంప్లెక్స్ నందు గల మునిసిపల్ షాపులు శిధిలావస్థకు వచ్చినవి అని ఆ షాపుల వారిని ఖాళీ చేయమని నోటీసులు ఇచ్చియున్నారు. ప్రస్తుతం ఎవరికైతే షాపులు ఉన్నవో వారికే పునఃనిర్మాణం చేయించి తిరిగి ఇప్పించే విధంగాను, కొత్తవి నిర్మించే వరకు కాంప్లెక్స్ పక్కన గోడ వెంబడి బడ్డీ కొట్లు పెట్టుకునే సదుపాయం కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>

38/160- AP టిడ్కో + ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నగరంలో నివాస గృహాలు లేని పేద లబ్దిదారులకి నివాస గృహాలు కేటాయించుటకు నిర్మించబడినవి. ఆయా నివాస గృహాలు కేటాయిస్తూ అర్హులైన లబ్దిదారులుగా గుర్తించబడిన వారికి నివాస గృహాలు అప్పగించకుండానే లబ్దిదారులకి బ్యాంకు ఋణాలు మంజూరు చేసినట్లు అటాచ్మెంటు చేసినారు. దీనివలన లబ్దిదారులకి ఆయా బ్యాంకుల నుండి ఋణాలు చెల్లించాలని నోటీసులు జారీ చేస్తున్నారు. నివాస గృహాలలో నివసించకుండానే బ్యాంకు ఋణాలు చెల్లించాలని నోటీసులు పొందిన లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున నగరపాలక సంస్థ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బ్యాంకు ఋణాల చెల్లింపులపై వస్తున్న నోటీసులు జారీ చేయడం నిలుపుదలకు తగు చర్యలు చేపట్టాలని నిర్మించిన నివాస గృహాలు ఆయా లబ్దిదారులకి వెంటనే అప్పగించుటకు అవసరమైన చర్యలు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

39/161- విజయవాడ నగరంలో వివిధ ప్రాంతాలలో వీధి విక్రయదారులుగా జీవనోపాధి పొందుచున్న స్ట్రీట్ వెండర్సును గుర్తించి వారికి అవసరమైన గుర్తింపు కార్డులు నగరపాలక సంస్థ ద్వారా ఇచ్చుటకు తగిన చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

40/162- విజయవాడ నగరం లోని ప్రతి డివిజన్ నందు వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళ, మత్స్యకార, చర్మకారులకు సంక్షేమ పింఛన్లు పొందుటకు అవసరమైన అన్ని అర్హతలున్న వారి నుండి సచివాలయాల ద్వారా దరఖాస్తులు స్వీకరించుటకు మరియు అర్హులైన లబ్దిదారులందరికీ ఆయా సామాజిక సంక్షేమ పింఛన్లు మంజూరు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

41/163- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా నగరం లోని వివిధ డివిజన్ల యందు చెల్లించబడుచున్న సామాజిక సంక్షేమ పింఛన్లు అర్థాంతరంగా నిలుపుదల చేయడం జరిగింది. దీనివలన అర్హులైన లబ్దిదారులు తీవ్ర మానసిక క్షోభకు గురి అవుచున్నారు.

కావున, నగరంలో నిలుపుదల చేయబడిన సంక్షేమ పింఛన్లు వెంటనే మంజూరు చేసి లబ్దిదారులకి చెల్లించబడునట్లు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ మతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:

**42/164**- డివిజన్ లో Polytechnic College, ITI College, Planning of Architechture, Employment office కి ఆనుకొని రెసిడెన్షియల్ ఏరియా ఉంది. పిచ్చి మొక్కలు పెరిగి ఆ కాలేజీ లో అపార్ట్మెంట్ వాసులకు దోమలు రావడం వలన జ్వరాల పాలవుతున్నారు. కౌన్సిల్ ద్వారా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. కాలేజీ ప్రెమిసెస్ లో పిచ్చి మొక్కలను తొలగించవలసినదిగా కోరుతున్నాను.

**43/165**- July-30వ తారీఖున కేరళ లోని వయనాడ్ లో జరిగిన భారీ విపత్తు వలన చనిపోయిన కుటుంబాలకు మన కౌన్సిల్ ద్వారా సంతాపము తెలియపరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**44/166**- రాష్ట్ర ప్రభుత్వం వారు గౌరవనీయులు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అన్నా క్యాంటీన్లు ఆగస్టు-15 సందర్భముగా ఏర్పాటు చేసి పేద ప్రజల ఆకలి తీరుస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదములు ఈ కౌన్సిల్ ద్వారా తెలియచేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**45/167**- విజయవాడ లో కుక్కల సమస్య ఎక్కువగా ఉండుట వలన పిచ్చి కుక్కలు, ఎలర్జీ కుక్కలను తీసుకు వెళ్ళుటకు ఒకటే (1) కుక్కల బండి ఉండుట వలన ఇబ్బందిగా ఉంది. కనుక మూడు నియోజకవర్గములకు మూడు బండ్లు (3) ఉండే విధముగా ఏర్పాటు చేయమని ప్రతిపాదించుచున్నాను.

**46/168**- 8వ డివిజన్ లో మరియు నగరములో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాలు ఎక్కువ ఉండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నగరపాలక సంస్థ తరపున ప్రత్యేక చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**47/169**- ఇటీవల కాలములో పారిస్-2024 ఒలంపిక్స్ (olympics) లో మన దేశానికి పతకాలు సాధించిన క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు ఈ కౌన్సిల్ ద్వారా తెలియచేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:

**48/170**- రామలింగేశ్వర నగర్ చివరలో ఉన్న STP నుంచి చాలా దుర్వాసన మరియు గ్రౌండ్ వాటర్ వల్ల అటు యనమలకుదురు ప్రజలు కానీ కార్పోరేషన్ లో ఉన్న ప్రజలు కానీ చాలా అవస్థలు పడుతున్నారు. కావున ఈ అవస్థల నుండి ప్రజలను కాపాడటానికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఏమి చేయాలో అనుభవజ్ఞులైన సంస్థలను సంప్రదించి వారి సహకారం తీసుకొని STP లను ఆధునీకరించే దిశగా చర్యలు చేపట్టాలని ప్రతిపాదించుచున్నాను.

**49/171**- UGD క్లీన్ చేసే చిన్న మిషన్లు గానీ పెద్ద మిషన్లు గానీ రిపేరుకు వస్తే వెంటనే రిపేరు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని ప్రతిపాదించుచున్నాను.

50/172- VMC లో ఉన్న మూడు సర్కిల్ కార్యాలయాల లోని అధికారులు ఎప్పుడూ సర్కిల్ ఆఫీసు లోనే అందుబాటులో ఉండే విధంగాను వారికున్న అధికారాలను పూర్తిగా బదలాయించి ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:

51/173- విజయవాడ నగరంలో ప్రతి డివిజన్ నందు అర్హులైన ప్రతి పేద కుటుంబం వారికి రేషన్ కార్డు మంజూరు చేయుటకు అవసరమైన దరఖాస్తులను సచివాలయాల ద్వారా స్వీకరించుటకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డు మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

52/174- విజయవాడ నగరంలో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి పేద కుటుంబానికి ప్రతి నెలా రేషన్ కార్డు ద్వారా రేషన్ – కదిపప్పు, పంచదార, గోధుమలు, పామాయిల్ వంటి నిత్యావసర సరుకులు సప్లయి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

53/175- విజయవాడ నగరాభివృద్ధి కొరకు వివిధ అభివృద్ధి ప్రణాళికలు పూర్తి చేయుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నగరాభివృద్ధి నిమిత్తం మంజూరు చేయవలసిన నిధులు వెంటనే రాబట్టుటకు తఃగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

54/176- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరణించిన కుటుంబ సభ్యులకు ఆసరాగా ఉన్న "చంద్రన్న భీమా పథకం" గత కొంత కాలంగా అమలు జరుపబడుట లేదు. దీనివలన ఆయా కుటుంబాల వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన "కూటమి" ప్రభుత్వం "చంద్రన్న భీమా పథకం" ను పునః ప్రారంభించి సమర్ధవంతంగా అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

ప్రత్యేక కమిటీల నుండి కౌన్సిల్ సమావేశమునకు వచ్చిన ప్రతిపాదనలు

లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ:

శ్రీ వల్లూరి ఎస్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.16, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:

55/177- 33వ డివిజన్ లో మొక్కలు పెంచవలసిన ఆవశ్యకత చాలా వుంది. వర్షా కాలం కావున డివిజన్ లో ప్రతి వీధిలో మొక్కలు నాటవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ వల్లూరి ఎస్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.17, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:

56/178- 33వ డివిజన్ లోని 3వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వెనకాల పార్కు మరియు వాకింగ్ ట్రాక్ 35 సం.ముల క్రింద ఉండేవి. కానీ, కాలక్రమేణా అవి ఎవరు పట్టించుకోకపోవడం వలన పిచ్చి మొక్కలు పెరిగి అసాంఘిక వ్యక్తులు చేరి అసాంఘిక కార్యక్రమములు చేస్తున్నారు. నేను కార్పోరేటర్ గా రోజు డివిజన్ లో తిరుగుతూ ఆ స్థలంలోకి వెళ్ళిచూసి అక్కడ వర్కర్స్ ని పెట్టి కొంత మేర శుభ్రం చేయించగా క్రీడా పరికరములు బయటపడినవి. కావున, చుట్టు ప్రక్కల ప్రజలందరూ ఉపయోగించుకొనే విధంగా అక్కడ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, 63వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.18, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>

57/179- రాజీవ్ నగర్, UDA, EWS కాలనీలలో నూతనముగా నిర్మించిన 4, 5 రోడ్లతో కలిపి నిర్మించిన పార్కుకు, గత కొన్ని సంవత్సరాల క్రితం ఇదే కాలనీకి చెందిన వట్టే రాజ్ కుమార్, S/o. వెంకటేశ్వరరావు, KLU యూనివర్సిటీలో B.Tech., II Year చదువుతూ రోడ్డు యాక్సిడెంట్ లో చనిపోయినాడు. అప్పటి నుంచి వారి కుటుంబ సభ్యులు ఈ డివిజన్ లో అనేక రకములైన ప్రజా సేవా కార్యక్రమములు చేయుచున్నారు. కావున, వారి కోరిక మేరకు ఈ పార్కు కు "వట్టే రాజ్ కుమార్ నగరపాలక సంస్థ ఉద్యానవనము" అని పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. అలా తమరు పర్మిషన్ ఇచ్చినచో వారి కుటుంబం కార్పొరేషన్ వారి నియమ నిబంధనలను అనుసరించడమే కాకుండా దానికి అయ్యే మెయింటనెన్స్ లో వారు కూడా కొంత షేర్ చేసుకొనగలరని తెలియజేయుచున్నాను.

<u>శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.19, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>

58/180- 30వ డివిజన్ లోని దేవినగర్ యందు ప్రధాన రహదారికి మాత్రమే స్ట్రీట్ లైటింగ్స్ కు 35 వాట్స్ బల్బులు మాత్రమే ఉన్నాయి. అలాగే 35 వాట్స్ ని 70 వాట్స్ బల్బులుగా ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ మరియు అలాగే మిగతా ప్రాంతాలలో లైట్స్ వెలగని చోట్ల స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

<u>క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ:</u>

<u>శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు, యం.యల్.ఏ., విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గము వారు ఈ క్రింది ప్రతిపాదనను ది.10-07-2024 న జరిగిన కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానము నెం.96 నందు ప్రవేశపెట్టగా ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ కి రిఫర్ చేయుచూ తీర్మానించినారు</u> ;
<u>తదుపరి ఈ ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.30, తేది.17-08-2024 నందు ఆమోదించుచూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>

59/181- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 63వ డివిజన్ లో నివాసముంటున్న శ్రీ వట్టె వెంకటేశ్వరరావు గారి కుమారుడైన "కీ.శే. వట్టె రాజ కుమార్" గారి పేరుతో ఆర్.కె. ఫౌండేషన్ ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసే అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వారి యొక్క సేవలను గుర్తించి 63వ డివిజన్ లోని EWS కాలనీ నందలి 4 మరియు 5వ లైన్ల లో నగరపాలక సంస్థ

ద్వారా నూతనముగా నిర్మిస్తున్న ఉద్యానవనమునకు కీర్తిశేషులైన "వట్టి రాజకుమార్ నగరపాలక సంస్థ ఉద్యానవనము" గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

EWS Colony లో ప్రజా ప్రయోజనాలను దృష్టినందుంచుకొని EWS Welfare Association వారు పార్కు నందు జిమ్ పరికరాలు అందించుటకు సిద్దముగా వున్నారు.

<u>శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.31, తేది.17-08-2024 నందు ఆమోదించుచూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>

60/182- 4వ మరియు 11వ డివిజన్ల సరిహద్దులలోని APIIC కాలనీలోని రైతు బజారులో "శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) ఛారిటబుల్ ట్రస్ట్" ద్వారా ఉచిత రక్షిత మంచి నీటి సరఫరా కేంద్రమును ఏర్పాటు చేసినారు. దీని వలన చాలా మంది వినియోగదారులకు మరియు స్థానికులకు ఉచితంగా రక్షిత మంచి నీరు అందుచున్నది.

రైతు బజారు ప్రహరీ గోడ బయట మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి మరియు మాజీ మంత్రిగారైన శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గార్ల విగ్రహాలను తన స్వంత నిధులతో ఏర్పాటు చేసుకొనుటకు శ్రీ దేవినేని అవినాష్ గారు కోరినందున ఆమోదించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.33, తేది.17-08-2024 నందు ఆమోదించుచూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>

61/183- 43వ డివిజన్ పరిధిలో గల శ్రేయా హాస్పిటల్ వెనుక గల రోడ్డుకు వీధి పేరు యిప్పటి వరకు లేదు.

అందువలన ఈ డోర్ నెం.76-16-9/15 నుండి 76-16-27 వరకు గల డోర్ నెంబర్లకు సంబంధించి వీధి పేరు లేనందున, పైన తెలిపిన డోర్ నెంబర్ల కు "అబ్దుల్ సత్తార్ సాహెబ్ వీధి" గా నామకరణము చేయవలసినదిగా స్థానికులు కోరుతున్నారు. సత్తార్ గారు అనేక సేవా కార్యక్రమములు చేసియున్నారు.

<u>శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.34, తేది.17-08-2024 నందు ఆమోదించుచూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>

62/184- 15వ డివిజన్ లో ఉన్న రామలింగేశ్వర నగర్ పడవల రేవు వద్ద గల బస్ షెల్టర్ వంతెన మధ్య గల ఖాళీ స్థలములో "క్రీ.శే. వంగవీటి మోహన రంగా" గారి విగ్రహం నిర్మించుటకు స్థానికులు కోరియున్నారు.

సదరు సూచించిన స్థలం నందు విగ్రహమును నిర్మించుట వలన ట్రాఫిక్ నకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. కావున విగ్రహము నిర్మాణమునకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ వల్లూరి ఎస్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.35, తేది.17-08-2024 నందు ఆమోదించుచూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>

63/185- 33వ డివిజన్ లో స్పీడ్ బ్రేకర్స్ ఆవశ్యకత చాలా ఉన్నది. 8 పెద్ద స్కూల్స్ మా డివిజన్ లో ఉన్నవి. చాలామంది బైక్ మీద చాలా స్పీడ్ గా వెళ్ళడం వలన యాక్సిడెంట్స్ అవుతున్నాయి. కావున 40 చోట్ల స్పీడ్ బ్రేకర్స్ వెయ్యవలసినదిగా, అవి కూడా (BT) బ్లాక్ తారు తో వెయ్యవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.36, తేది.17-08-2024 నందు ఆమోదించుచూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:

64/186- 64వ డివిజన్ పరిధిలోని రాధానగర్ మరియు ప్రజాశక్తి నగర్ కలసియున్న మెయిన్ రోడ్ నకు ఇప్పటి వరకు వీధి పేరు లేదు. డోర్ నెం.77-92-12 నుండి 77-112-5 వరకు గల వీధికి పేరు లేనందున పైన తెలుపబడిన డోర్ నెంబర్లకు " మీసాల కసవయ్య " వీధిగా నామకరణం చేయవలసినదిగా అక్కడి స్థానిక నివాసితులు నా దృష్టికి తెచ్చియున్నారు. మీసాల కసవయ్య గారు గతంలో వరద ముంపునకు నివాసితులకు సహాయం చేయడం, పలు సేవా కార్యక్రమాలను చేపట్టినారని మరియు కోవిడ్ సమయంలో ఆ ఏరియాలోని కోవిడ్ బాధితులకు అందుబాటులో ఉంటూ నిరుపేదలకు ఎంతో సహాయం చేసినారు. కావున, పై తెలిపిన వీధికి "మీసాల కసవయ్య వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.37, తేది.17-08-2024 నందు ఆమోదించుచూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:

65/187- 3వ డివిజన్ శ్రీరామచంద్రనగర్ మెయిన్ సెంటరు లోని శ్రీనివాస మెడికల్ షాప్ వెనుక వైపున గల డోర్ నెం.48-19-4C నుండి సదరు వీధి చివర వరకు గల వీధికి కాలనీ వాసులందరూ "పొదిల విజయలక్ష్మి వీధి" గా నామకరణం చేయించవలసిందిగా కోరినందున (శ్రీరామ చంద్రనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి లేఖ యిందుతో జతపర్చడమైనది) ప్రతిపాదనను ఆమోదించవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ:

శ్రీమతి వీరమాచనేని లలిత, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.65, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:

66/188- 28వ డివిజన్ లోని సత్యనారాయణపురం రాజా వారి వీధి మరియు ఇండియన్ బ్యాంకు నుండి స్వర హాస్పిటల్ వరకు సి.సి. రోడ్డు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.71, తేది.17-08-2024 నందు ప్రతిపాదనలో తెలిపిన సీరియల్ నెంబరు–5 - వెంకటరత్నం వీధి మరియు సీరియల్ నెంబరు–6 - చలసాని వెంకట కృష్ణయ్య వీధి రోడ్లకు రెండవ లైను (రీ లైస్) వేయుటకు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుతూ మిగిలిన అంశములు రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది:

67/189- 23వ డివిజన్ లో కొన్ని వీధులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సుమారుగా 50 సం.ల క్రితం ఏర్పాటు చేసినారు. కాబట్టి లైన్లు అన్నీ పాడైపోయి బ్లాక్ అయి స్థానిక ప్రజలురోజు డ్రైనేజి సమస్యలతో ఇబ్బంది పడుచున్నారు. కాబట్టి ఈ క్రింద పేర్కొన్న రోడ్లకు సెకండ్ లైస్ (రీ లైస్) వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1. ఆకుల వారి వీధి
2. కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు (గోపాల రెడ్డి రోడ్డు నుండి నవరంగ్ థియేటర్ వరకు)
3.చిలుకు దుర్గయ్య వీధి
4. విష్ణు వర్ధన రావు వీధి (చిలుకు దుర్గయ్య వీధి నుండి గోవింద రాజు నాయుడు వీధి వరకు)
5. వెంకట రత్నం వీధి
6. చలసాని వెంకట కృష్ణయ్య వీధి
7. దాసరివారి వీధి
8. చెరుకుపల్లి వారి వీధి
9. మోడరన్ సూపర్ మార్కెట్ ఎదురు ప్రకాశం రోడ్డులో Manhole కట్టవలెను.

శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.73, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:

68/190- 52వ డివిజన్ పరిధిలోని ఉప్పరవాగు ప్రాంతములో గల కొండ ప్రాంతములో కొండ చరియలు అప్పుడప్పుడూ విరిగిపడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయుచున్నవి. కావున, ఆ ప్రాంతములో కొత్తగా సిమెంట్ కాంక్రీట్ తో రిటైనింగ్ వాల్ నిర్మించి ప్రజలను ఇబ్బందుల నుండి బయట ఉంచవలసినదిగా కోరుచున్నాను. మరియు అదే ప్రాంతములోని సిమెంట్ రోడ్డు బాగా పాడైపోయినది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి యగుతున్నారు. కావున, కొత్త సిమెంట్ రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.74, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:

69/191- 52వ డివిజన్ పరిధిలోని కొండ ప్రాంతములోని మెట్లు, లాండింగ్స్ మరియు డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం కావడంతో మురుగు నీరు రోడ్ల పైకి వస్తుంది. అందువలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురియగుచున్నారు. వాటిలో కొన్ని ప్రాంతాలైన కొత్తపేట కొండ ప్రాంతం, ఉప్పరవాగు కొండ ప్రాంతం,

గాంధీబావి కొండ ప్రాంతములలో కొత్తగా మెట్లు మరియు డ్రైన్లు, లాండింగ్స్ నిర్మించి స్థానిక ప్రజల సమస్యలు త్వరితగతిన తీర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.76, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:

70/192- 3వ డివిజన్ కి చెందిన కరెన్సీ నగర్ ప్రాంతములోని శంఖా వారి వీధి, జాయ్ వీధి మరియు ఆంజనేయ స్వామి గుడి రోడ్డు లలో వర్షానికి నీళ్ళు నిలచిపోవటం వలన స్థానికులు చాలా ఇబ్బందిపడుచున్నారు. కావున, రోడ్డు వేయవలసినదిగా కోరుతున్నాను. మరియు శ్రీరామచంద్ర నగర్, ధ్యాన మందిరం ఎదురు రోడ్డు మట్టి రోడ్డు కావడంతో స్థానికులు చాలా ఇబ్బందిపడుతున్నారు. కావున, రోడ్డు వేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.77, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:

71/193- 3వ డివిజన్ కి చెందిన శ్రీరామచంద్ర నగర్ ప్రాంతములోని ధ్యాన మందిరం ఎదురు రోడ్డుకి కొత్త డ్రైనేజి కనెక్షన్ ఇవ్వవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.78, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:

72/194- 3వ డివిజన్ కి చెందిన గుణదల ప్రాంతములో ఈ క్రింది ప్రాంతములలో ప్యాచ్ వర్కు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను:

- డెంటల్ కాలేజ్ నుండి గుణదల సెంటర్ రోడ్డు.
- విజయ నగర్ కాలనీ నుండి గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా గుణదల సెంటర్.
- లూర్దు నగర్ ప్రాంతములోని పలుచోట్ల అమృత్ స్కీమ్ లో అంతర్గత రోడ్లు అన్నీ డ్రైనేజీ కనెక్షన్ల కోసం త్రవ్వి వదలివేయడం వలన స్థానికులు చాలా యిబ్బంది పడుతున్నారు. కావున, ప్యాచ్ వర్క్ చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.83, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:

73/195- 3వ డివిజన్ నాగార్జున నగర్ లో 4వ మరియు 6వ రోడ్డు లను సి.సి. రోడ్లు గా వేయవలసినదిగా కోరుచున్నాను. మరియు ఆక్రమణలకు గురియైన 2వ రోడ్డు నుండి 3వ రోడ్డు వరకు గల ఆక్రమణలను తొలగించి సి.సి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వల్లూరి ఎస్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.85, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

**74/196- 33వ డివిజన్ లోని తాడంకి వారి వీధి వర్షం వస్తే నడవటానికి వీలుగా లేదు. ఇక్కడ** UGD **40 సం.ముల క్రింద వేసినది. దాని వలన ప్రజలకు చాలా అసౌకర్యముగా వుంది. కావున,** UGD Line **క్రొత్తది వేసి, సి.సి. రోడ్డు మరియు ఫ్లేవర్ బ్లాక్స్ లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.**

**శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.86, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

**75/197- గుణదల గాంధీజీ కాలనీ చివర ఫ్లై-ఓవర్ క్రింద వున్న ఖాళీ ప్రదేశములో ఏవైనా కార్యక్రమములు చేసుకొనుటకు "కమ్యూనిటీ హాలు" ను నిర్మించి పేద ప్రజలకు ఉపయోగపడేటట్లు చూడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.**

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.94, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

**76/198- మారుతీ నగర్ కొండపైన భాగీ రౌతమ్మ గుడి పైన మెట్లు మరియు సైడ్ కాల్వలు కట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.**

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.95, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

**77/199- 30వ డివిజన్ నందు గల రామకృష్ణాపురం దేవినగర్ లో ఎల్ & టి వారు నిర్మించినటువంటి సైడ్ డ్రైన్స్ నీరు పారుదల లేని కారణముగా దోమలు వృద్ధి చెందటానికి ఎక్కువ అవకాశము కలదు. కావున సైడ్ కాలువలను నీరు పారుటకు అనువుగా రిపేరు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.**

**శ్రీ వల్లూరి ఎస్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.96, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

**78/200- 33**వ డివిజన్ లో ఉన్న రామమందిరం వీధి పూర్తిగా పాడైపోయినది. ఒక ప్రక్క అమృత్ పథకం క్రింద లైను త్రవ్వి trunch పూడ్చటం జరిగింది. కానీ రోడ్డు పూర్తిగా పాడై చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్డు నడవడానికి వీలు ఉండటం లేదు. ఆ రోడ్డు ఇంతకుముందు రోడ్డు వెయ్యటానికి శాంక్షన్ అయింది. కానీ అమృత్ పనులు ఆలస్యం అవడం వలన రోడ్డు నిర్మాణం కాలేదు. కావున రామమందిరం వీధికి క్రొత్త సి.సి. రోడ్డు వేయడానికి **ప్రతిపాదిస్తున్నాను.**

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.97, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

**79/201-** 23వ డివిజన్ లోని "సూర్యనారాయణ వీధి" సి.సి రోడ్డు బాగా గుంటలతో పాడైపోయినది. రోడ్డులో వర్షపు నీరు నిలవ ఉంటుంది. అందువలన, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కావున, నర్సింహనాయుడు వీధి నుండి కాళేశ్వర రోడ్డు వరకు సి.సి.రోడ్డు కొత్తగా వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బాపటి కోటి రెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.98, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

**80/202-** 43వ డివిజన్ పరిధిలో గల H.B. Colony, VMC కళ్యాణ మండపము ఎదురుగా గల అడ్డ రోడ్లు, వాటర్ లైన్, డ్రైనేజీ పనుల నిమిత్తము రోడ్లు త్రవ్వటము జరిగింది. గుంటలు పడి, బాగా పాడైపోయినవి. కొత్త రోడ్లు వేసి వర్షా కాలములో ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బాపటి కోటి రెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.100, తేది.17-08-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

